
లైసెన్స్ టు కిల్
మధుబాబు
MVS
PUBLICATIONS

# లైసెన్స్ టు కిల్

(షాడో స్పై థ్రిల్లర్)

రచన

మధుబాబు

*© Author*

*© Madhu Baabu*

*This digital book is published by -*

*కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.*

*సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.*

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# లైసెన్స్ టు కిల్

'ఐరన్ ఫిష్' జిజాంటిక్ ఆటమిక్ సబ్‌మెరీన్ అంటార్కిటిక్ మహా సముద్రంలో వున్న "ఫ్లవర్స్ బే" అన్నచోటును సమీపించింది. కంట్రోల్ రూమ్‌లో వున్న జూనియర్ ఆఫీసర్ వెంటనే టేబిల్ మీది మైక్రోఫోన్ అందుకున్నాడు.

"సర్.... స్పాట్‌ని సమీపించాం. ఫర్దర్ ఆర్డర్స్ కోసం వెయిట్ చేస్తున్నాం."

తన గదిలోవున్న మప్ ముందు కూర్చొని వివరాలన్నీ నోట్ చేసుకుంటున్న కాప్టెన్ తెరనోవా వెంటనే సమాధానం యిచ్చాడు.

"వెల్‌డన్ మిస్టర్! ఇంజన్స్ ఆఫ్ చేసి రెండు వందల అడుగుల లోతున ఆపండి. తరువాత చూసుకుందాం మిగిలిన విషయాలు."

అంతవరకూ నీటిలో యాభై అడుగుల లోతున ప్రయాణిస్తున్నది ఐరన్ ఫిష్. వెంటనే ముందుకువంగి సముద్ర గర్భంలో మరో నూటయాభై అడుగుల లోతుకు పోయింది. ఆటోమాటిక్ అలారం మోగింది. ఇంజన్ రూమ్‌లో వున్న కంప్యూటర్ ఇంజన్స్‌ని ఆపివేసింది. పెద్ద తిమింగలంలా నీటిలో నిలబడిపోయిందా రష్యన్ సబ్‌మెరీన్.

కంట్రోల్ రూమ్‌లో వున్న నలుగురు డ్యూటీ ఆఫీసర్లు తప్ప మిగిలిన వారందరూ నవ్వుకుంటూ హుషారుగా కబుర్లు చెప్పుకుంటూ కాంటీన్‌లోకి పోయారు. వారిని చూడగానే కుకింగ్ స్టాఫ్ వేడి వేడి ఆహార పదార్థాలను ప్లేట్లలోకి నింపటం ప్రారంభించింది. జోకుల మీద జోకులు విసురుతూ ఆరగించసాగారందరూ.

ఎటుచూసినా నవ్వులే వినిపిస్తున్నాయి. కాని తాము చేయబోయే పనిలోని ప్రమాదాలను గురించిన భయం కనిపించటం లేదు. తన గదిలోనుంచి బయటకు వచ్చి కారిడార్‌లో నిలబడిన కాప్టెన్ తెరనోవా ఆ నవ్వులు విని సంతృప్తిగా నిట్టూర్చాడు.

ఐరన్ ఫిష్ లోని సిబ్బంది మరెక్కడా కనిపించనటువంటిది. డ్యూటీ ఆఫీసర్ దగ్గిరనుంచి కారిడార్ క్లీన్ చేసే క్లీనర్ దాకా ఎవరిపనిని వారు క్షణ్ణంగా అర్థం చేసుకొని ఎఫిషియంట్‌గా పనిచేసేవారు. పై పెచ్చు ఒకే కుటుంబంలాగా కలిసి మెలిసి వుంటారు.

అటువంటివారు తన కమాండ్‌లో వుండటం తన అదృష్టం అనుకుంటూ కాంటీన్‌లోకి అడుగుపెట్టాడు కెప్టెన్ తెరనోవా.

* * *

ఐరన్ ఫిష్‌కి అరమైలు దూరంలో పెద్ద టెలివిజన్ ముందు కూర్చుని వున్నాడు ప్రొఫెసర్ సైమన్. అతనితోపాటు కమాండర్ జేమ్స్ కూడా

వున్నాడు. రెండు నిముషాలపాటు టెలివిజన్ వంకే పరీక్షగా చూశాడు సైమన్. చిన్నగా నవ్వుతూ జేమ్స్ వైపు తిరిగాడు.

"ఎట్ లాస్ట్ మైడియర్ జేమ్స్....ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశం ఈ రోజుకు ముందుకు వచ్చి నిలబడింది చూశావా.. రష్యన్స్ తయారుచేసిన నవీన జలాంతర్గామి! క్లారిస్సా రిపోర్టు చేసినట్లు ఆటమిక్ మిస్సైల్సుతో ఇక్కడకు వచ్చింది. దానిని, దానిలో వున్న సుశిక్షితులైన నావికులను మనం చేజిక్కించుకోవాలి.... యిక మనకు ఎదురుండదీ ప్రపంచంలో. పిచ్చివాడని పరిహసించి, హేళనచేసి తరిమి తరిమి కొట్టిన వారందరికీ బుద్ధిచెప్పే రోజు దగ్గరికి వచ్చింది. చూస్తావేం? మన సముద్ర భూతాన్ని బయటకు వదులు" అన్నాడు.

"యస్ ప్రొఫెసర్.... జస్ట్ వన్ మినిట్" అంటూ టెలివిజన్ పక్కనవున్న టేబిల్ దగ్గరికి పోయాడు జేమ్స్. దానిమీద వున్న వివిధ రకాల బటన్స్‌లో ఒక రెడ్ బటన్‌ని నొక్కాడు.

పది నిముషాల దాకా టెలివిజన్ స్క్రీన్ మీద ఎటువంటి మార్పు కనిపించలేదు. పది నిముషాలు గడిచిన మరుక్షణం సబ్‌మెరీన్ చుట్టూ ఎర్రటిపొగ సుడులు తిరగసాగింది. క్షణక్షణానికి పొగదట్టమై, అందులోంచి జలగల లాంటి జీవులు సబ్‌మెరీన్ మీద పాకసాగాయి. అవి ప్రత్యక్షమైన ఐదునిముషాలలో సబ్‌మెరీన్ ఎర్రగా మారిపోయింది. రంగు

మారిపోవటమేకాదు, బలమైన చెయ్యి గట్టిగా పట్టుకొని కిందికి లాగుతున్నట్లు మెల్లిగా కిందికి దిగసాగింది.

పరీక్షగా చూస్తున్న ప్రొఫెసర్ సైమన్ తలవూపుతూ పకపకా నవ్వాడు. అతనితోపాటు జత కలిపాడు జేమ్స్.

సబ్‌మెరీన్ లోపల వర్కర్స్ అందరూ కాంటీన్‌లోనే వున్నారు. వారికిగాని, వారితోపాటు డిన్నర్ తీసుకుంటున్న కాప్టెన్ తెరనోవాకు గాని జరుగుతున్న విషయం తెలియలేదు.

కంట్రోలు రూమ్‌లో వున్న డ్యూటీ ఆఫీసర్ తలెత్తి డెప్త్ గాజ్ వంక చూశాడు. అంతకు మూడు నిముషాల ముందు రెండువందల ముప్పై చూపిస్తోంది. ఇంకా లోతుకు పోతున్నట్లు ముల్లు నెమ్మదిగా ముందుకు జరుగుతున్నది.

ఖంగారుపడ్తూ మిగిలిన ముగ్గురినీ పిలిచి చూపించాడు వెంటనే డెప్త్‌ని కంట్రోలుచేసే మీటను నొక్కాడు.

అందుకు సంబంధించిన యంత్రాలు పనిచేయటం ప్రారంభించాయి. ఎంతసేపు చూసినా కిందికే దిగుతున్నది కాని, పైకి లేచే ప్రయత్నం చెయ్యటంలేదు సబ్‌మెరీన్.

చెమటలుపట్టిన ముఖాలతో, కంపిస్తున్న అవయవాలతో కంట్రోల్ బోర్డుమీద వున్న మైక్రోఫోన్ అందుకొని కాప్టెన్‌ని పిలిచారు వారు. క్షణంలో

అక్కడ ప్రత్యక్షమైనాడు తెరనోవా. అంతా విని కామ్‌గా ఎమర్జన్సీ మెయిన్ ఆన్ చెయ్యమన్నాడు.

ఎమర్జన్సీ మెయిన్ కొన్ని రకాల యంత్రాలను నీటి వుపరితలం మీదికి పంపుతుంది. వాటిలో వైర్‌లెస్ ట్రాన్స్‌మీటర్ కూడా వుంటుంది. అది ప్రమాదపు హెచ్చరికలను హెడ్‌క్వార్టర్స్‌కి అందచేస్తుంది. సహాయం వచ్చే పక్షంలో దారి చూపిస్తాయి మరికొన్ని ఎలెక్ట్రానిక్ ఉపకరణాలు. మెయిన్ నొక్కగానే పైభాగంలో వున్న చిన్న తలుపు తెరుచుకొని బయటకు పోతాయవి.

నాలుగుసార్లు నొక్కినా ఆ తలుపు తెరుచుకోలేదు. ఎవరో అదిమిపట్టి వుంచినట్లు అలాగే వుండిపోయింది.

"పెరిస్కోప్‌ని పైకి పంపించండి." ఆర్డర్ యిచ్చాడు తెరనోవా.

ఒక్క అంగుళం కూడా కదలలేక పోయింది పెరిస్కోప్ అమర్చివున్న ఇనుప స్తంభం. అక్కడవున్న వారందరికీ మతులుపోయాయి. సబ్‌మెరీన్‌లో వున్న యంత్రాలన్నీ ఫర్‌ఫెక్ట్‌గా పనిచేస్తున్నాయి. అయినా కదలకుండా కిందికే దిగుతోంది ఐరన్ ఫిష్.

డెప్త్ గాజ్ రెండువందల యాభై అడుగులు చూపిస్తోంది.

"సార్.... మనల్నేదో సముద్రభూతం పట్టుకొని కిందికి లాగుతోంది. మనం ప్రాణాల్తో బైటపడటం అసాధ్యం. సముద్రభూతం...

సముద్రభూతం...... పదండి అందరూ ఎస్కేప్ డోర్స్ దగ్గరికి పరుగెత్తండి.” విపరీతంగా భయపడిన ఆఫీసర్ ఒకడు పిచ్చిగా అరుస్తూ కారిడార్ లోకి పరుగుతీశాడు. దగ్గరికి రానిచ్చి అతని గడ్డంమీద బలంగా గుద్దాడు తెరనోవా. మొదలు నరికిన చెట్టులాగా కూలి పోయిన అతన్ని తీసుకుపోయి మెడికల్ రూమ్‌లో పడుకోపెట్టమని కంట్రోల్ బోర్డువైపు తిరిగాడు.

డెప్త్ గాజ్ మూడువందల అడుగులు చూపించింది. నీడిల్ అంతటితో ఆగిపోయింది. మెల్లిగా నేలకు అనుకుని నిలబడింది ఐరన్ ఫిష్.

తమ షిప్‌ను పట్టుకొని ఆపింది ఎవరో..... ఎలా ఆపగలిగారో తెరనోవాకు అంతుబట్టలేదు. సముద్రభూతం పట్టుకున్నది అన్నమాట వట్టి నాన్సెన్స్. సముద్రంలో తమ షిప్‌ని పాడుచేయగల జంతువులేమిలేవు. అందులోనూ ప్లవర్ బేలో అంతకన్నా లేవు. అందుకే ఆ ప్లేస్‌ని తమ పనికోసం ఎన్నుకోవటం జరిగింది.

సిగిరెట్ వెలిగించి పచార్లుచేయటం ప్రారంభించాడు. ప్రస్తుత పరిస్థితులలో ఏం చేస్తే తన నావికులను, తన జలాంతర్గామిని రక్షించుకోగలుగుతాడు?

* * *

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1025**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**